ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

'ప్రజాపాలన'లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 17 : ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో 'ప్రజా పాలన' దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఐలయ్య తెలంగాణ అమర వీరుల స్తూపంతోపాటు తెలంగాణ తల్లి చిత్రపటానికి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానంలో ఉన్న తెలంగాణ భారతదేశంలో కలిసి 77 సంవత్సరాలు కావొస్తుందన్నారు. ఇలాంటి చరిత్రాత్మక రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. సాయుధ పోరాటయోధులు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, షేక్ బందగీ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రజలకు పూర్తి స్థాయిలో అమలు చేయడానికి కృషి చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ చేసి ఆర్థిక భరోసా కల్పించినట్లు పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంలో జిల్లాలో కోటి 2 లక్షల 71 వేల మంది మహిళలకు టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. అనంతరం తరిగొప్పుల మండలానికి చెందిన జాటోతు వీరయ్య కరెంట్ షాక్‌తో మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులకు సీఎం సహాయనిధి నుంచి రూ.2 లక్షల సాయాన్ని విప్ బీర్ల ఐలయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేశ్ కుమార్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

పాలకుర్తి రూరల్, సెప్టెంబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక య్యారు. దీనికి సంబంధించిన వివరాలను ప్రిన్సిపాల్ సిస్టర్ లిజ్‌బిత్ మంగళవారం తెలిపారు. ఈ నెల 11న జిల్లా కేంద్రంలోని ప్రిస్టన్ మైదానంలో నిర్వహించిన పోటీల్లో ఆర్ అక్షయ్, జీ కౌశిక్, డీ నిత్యశ్రీ, డీ రక్షిత ఎంపికయ్యారు. వీరిని పీఈటీలు రాణా ప్రతాప్, శ్రీనివాస్, రమేశ్, దేవి, నందిని అభినందించారు.

కళాకారుడు గడ్డం సమ్మయ్యకు ఘన సన్మానం

దేవరుప్పుల, సెప్టెంబర్ 17 : హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ప్రముఖ చిందు యక్షగాన కళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యను కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ సన్మానించారు. తెలంగాణలో అంతరించిపోతున్న ప్రాచీన కళలను కాపాడుతున్న కళాకారుడు గడ్డం సమ్మయ్య అని వారు పేర్కొన్నారు.

రేషన్ బియాన్ని దుర్వినియోగం చేస్తే చర్యలు

దర్దేపల్లిలో రేషన్ షాపును తనిఖీ చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

పాలకుర్తి,సెప్టెంబర్17: ప్రభుత్వం నిరుపేదలకు అందించే రేషన్ బియ్యం ను విక్రయించినా, కొనుగోలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ షాపులను తనిఖీ చేశారు. స్టాక్ బోర్డు, రిజిస్టర్, సరుకులను పరిశీలించారు. డీలర్ తప్పని సరిగా రేషన్ షాపుల ముందు స్టాక్ బోర్డు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రేషన్ బియ్యం అమ్మినట్లు తెలిస్తే కార్డులను తొలిగిస్తామన్నారు. ఆనంతరం మహాలక్ష్మీ పథకంలో రూ.500కే సబ్సిడీ గ్యాస్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేశ్ ,రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మగాని రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

పాఠశాలల వివరాలను వైబ్‌సైట్‌లో నమోదు చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 17 : మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్యా వివరాలను యుడైస్ ప్లస్ వెబ్ సైట్(పోర్టల్)లో నమోదు చేయాలని మండల నోడల్ అధికారి కొమురయ్య సూచించారు. మంగళవారం ఎమ్మార్సీ భవనంలో యుడైస్ ప్లస్ పై మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ వివరాలను ప్రామాణికంగా తీసుకుని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు,రెండు జతల ఏకరూప దుస్తులు, నోట్ బుక్స్ పంపిణీ చేసేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమానికి జడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ ఘనపూర్ కరుణాకర్ అధ్యక్షత వహించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేశ్, మిసరగండ్ల సంపత్ పాల్గొన్నారు.



రఘునాథపల్లి, సీతారాంపురంలో తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కొడకండ్లలో జై తెలంగాణ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీఎం వైఖరిపై భగ్గుమన్న బీఆర్ఎస్

- తెలంగాణ అస్తిత్వాన్ని అవమానించిన రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్ అధిష్టానం మెప్పు కోసమే రాజీవ్ విగ్రహం ఏర్పాటు
- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతృత్వంలో నిరసన
- తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం

జనగామ, సెప్టెంబర్ 17 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టాపన చేసే స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గంలోని చేర్యాల, కొమురవెల్లి, దూళ్కిట్ట, మద్దూరు సహా జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నిరసన తెలిపి తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలభిషేకం చేశారు. జనగామలో నిర్వహించిన ఆందోళనలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసి రాజకీయ లబ్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ట్యాంక్ బండ్ పరిసరాల్లో కాంగ్రెస్ నేతలైన ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, జైపాల్‌రెడ్డి విగ్రహాలు ఉన్నాయని వారు గుర్తు చేశారు. అమరులకు నివాళిగా నిర్మించిన అమరజ్యోతి ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రతిపాదిత స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మారుస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడున్న నమూనాలో గానీ, కొత్త నమూనాలోగానీ తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మాజీ మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు ఎడవెల్లి కృష్ణారెడ్డి, రఘునాథపల్లి మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేశ్, కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, అనిత, కమలమ్మ, గుర్రం భూలక్ష్మి, స్వరూప, నాయకులు బండ యాదగిరిరెడ్డి, రావెల రవి, ఉల్లెంగుల సందీప్, మసియోద్దీన్, జూకంటి శ్రీశైలం, ఎడ్ల రాజు, గుర్రం నాగరాజు, గంగాభవానీ, రాజు తదితరులు పాల్గొన్నారు.


జనగామలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నినదిస్తున్న నాయకులు

జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసన

రఘునాథపల్లి/దేవరుప్పుల/పాలకుర్తి రూరల్/కొడకండ్ల : రఘునాథపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ పాలాభిషేకం చేశారు. సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేసి ప్రజల మనోభావాలను సీఎం దెబ్బతీశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడ కిరణ్, బొంగు ఐల య్య, కావటి రాజయ్య, యామంకి కృష్ణ, రఘు, పులి యాకయ్య, కడారి సురేశ్, ద్వాపర యాకయ్య పాల్గొన్నారు. దేవరుప్పుల మండలం సీతారాం పురంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ రాంసింగ్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి నేతృత్వంలో కాంగ్రెస్ విధానాలపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, సీతారాంపురం గ్రామ అధ్యక్షుడు బస్వ వెంకన్న, నాయకులు దుబ్బాక రత్నాకర్‌రెడ్డి, తాటిపల్లి మహేశ్, రుద్రోజు వీరాచారి,గుడికుంట్ల మల్లయ్య, కాశబోయిన నగేశ్, ఇనుముల భాస్కర్, శివాజీ, కత్తుల సుధాకర్, మజర్‌పాషా, ఆలకుంట్ల వెంకన్న, ఆవుల వీరన్న, గోవర్ధన్, కొమురయ్య, బాషిపాక కొండయ్య, అంబటి శ్రీశైలం, భాస్కర్, చింత శేఖర్, అజ్మీరా రమేశ్, లాలూనాయక్ పాల్గొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంతోపాటు దర్దేపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహాలకు బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి విధానాలను నిరసించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, నాయకులు చిలుకమారి నాగేశ్వర్, కాటబత్తిని రమేశ్, ధరావత్ యాకూబ్ నాయక్, గుగ్గిళ్ల యాకయ్య, మాటూరి యాకయ్య, కడుదుల కర్ణాకర్‌రెడ్డి, గూడ దామోదర్, పుస్కూరి కళింగరావు, బెల్లి సోమయ్య, నకీర్త యాకయ్య, కటారి పాపారావు, ఎండీ నాసర్, తాడెం రవి, ఘనపురం సురేశ్, గిరగాని సమ్మయ్య, గిరగాని నర్సయ్య, పులి ఐలోని, వీర మనేని తిమ్మారావు పాల్గొన్నారు. కొడకండ్లలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, నాయకులు దీకొండ వెంకటేశ్వర్‌రావు, ఎండి అసీఫ్, బాకీ ప్రేమ్‌కుమార్, చెంచు రాజిరెడ్డి, జక్కుల విజయమ్మ, మసురం వెంకటనారాయణ, భూక్యా మంగ్యానాయక్, మహేశ్‌నాయక్, ఎండీ షన్న, హరీశ్, కే శ్రీనివాస్, భాస్కర్, కనకయ్య, యాదగిరి, లింగయ్య, ఎండీ బాబర్, సోమన్న, సుధాకర్, శంకర్, సతీశ్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బ తీసిన సీఎం : రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 17 : తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు కేటాయించిన స్థలంలో సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ దురుద్దేశంతో రాజీవ్‌గాంధీ విగ్రహం ఆవిష్కరించారని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. దీంతో తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బ తీశాడని విమర్శించారు. రాష్ట్ర సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ దవాఖాన సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వల్లే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగలిగారని తెలిపారు. కాంగ్రెస్ హైకమాండ్ మెప్పుకోసం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సచివాలయం ఎదుట ఆవిష్కరించారని వివరించారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తే వాటి ఆనవాళ్లు లేకుండా చేయాలని రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి టీడీపీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్‌గాంధీ సుద్దపప్పు అని మాట్లాడిన విషయాలను రాజయ్య గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రవి, నాయకులు ఆకుల కుమార్, చందర్‌రెడ్డి, టీ సురేశ్‌కుమార్, కర్ర సోమిరెడ్డి, కనకం గణేశ్, మహేందర్ రెడ్డి, రాజన్‌బాబు, అనిల్, గుర్రం శంకర్, గుర్రం శ్రీను, గాదె రాజు, చిట్టిబాబు, మాతంగి దేవయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిని విస్మరించి కిడ్నాప్‌లు, వసూళ్లు

కాంగ్రెస్ నేతల తీరుపై బీఆర్ఎస్ ఆగ్రహం

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, సెప్టెంబర్ 17: అభివృద్ధిపై దృష్టి సారించి గ్రామాల్లో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాల్సిన కాంగ్రెస్ నాయకులు కిడ్నాప్‌లకు పాల్పడుతూ వసూళ్లకు తెగబడ్డారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో మంగళవారం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి నిఘా పెట్టకపోవడంతో మండలానికి చెందిన ఆ పార్టీ నాయకులు వసూళ్లకు తెగబడుతున్నారని విమర్శించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినా, ప్రజలు మార్పుకోరి మిమ్మల్ని గెలిపించారన్నారు. చినమడూరులోని ఓ రియల్ ఎస్టేట్ వెంచర్‌లో జోక్యం చేసుకున్న కొందరు కాంగ్రెస్ నాయకులు భూయజమానులను వేరే జిల్లాలో కిడ్నాప్ చేసి జనగామలోని ఓ ఇంట్లో కొన్ని రోజులు ఉంచడమేగాక, చంపుతామని బెదిరించి మరోకరిపేర భూమిని రిజిస్ట్రేషన్ చేయించారని వివరించారు. మరోకేసులో కొందరు కాంగ్రెస్ నాయకులు భూవివాదంలో డబ్బులు వసూలు చేయగా భువనగిరిలో వీరిపై కేసు నమోదైందని, ఇందు లో ఎమ్మెల్యే ఆంతరంగికుల హస్తం ఉందన్నారు. పెండింగ్ బిల్లులు రావాలంటే కాంగ్రెస్ పార్టీలో చేరాలని మాజీ సర్పంచ్‌లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ జోగు సోమనర్సయ్య,ఆలకుంట్ల యాదగిరి, చినమడూరు మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు గొడుగు మల్లికార్జున్, బీఆర్ఎస్ యూత్ నాయకులు వంగ అర్జున్, మహ్మద్ పాషా, లాలూనాయక్, ఆనంద్, బీఆర్ఎస్ కామారెడ్డిగూడెం గ్రామ కార్యదర్శి తాళ్లపల్లి మహేశ్, బాషిపాక అబ్బయ్య, కాడబోయిన యాదగిరి, ఇనుముల భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

జనగామ చౌరస్తా/నర్మెట, సెప్టెంబర్ 17 : విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను కలెక్టరేట్‌లో మంగళవారం బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ వృత్తి నైపుణ్యంలో ప్రతిభచూపే విశ్వకర్మలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధిశాఖ అధికారి రవీందర్, బీసీ సంఘాల నాయకులు అయిల కీర్తి, సోమనర్సింహాచారి, వేదాంతాచారి, జీ కృష్ణ, జనార్ధన్, వెంకటరమణ, రాజు, సంపత్, బ్రహ్మచారి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నర్మెట మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు వలబోజు శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, బైరోజు ఉపేందర్, వినోద్, నవీన్, రమేశ్, కృష్ణమూర్తి, శ్రీకాంత్, రాజు, రాములు, సనాతన చారి, వెంకటేశ్వర్లు, పవన్‌కుమార్‌చారి తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా గణపతుల నిమజ్జనం

పలుచోట్ల వినాయకుడి లడ్డూలకు భారీగా వేలం

స్టేషన్ ఘన్‌పూర్/దేవరుప్పుల/జఫర్‌గఢ్, సెప్టెంబర్ 17 : గణనాథుడి నిమజ్జనం నేటితో ముగియనుంది. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో 130 విగ్రహాలను ఉత్సవ కమిటీ సభ్యులు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోగా, మొత్తంగా మండలంలో సుమారు 150 వరకు ప్రతిష్టించారు. ఇందులో 97 శాతం విగ్రహాలను నిమజ్జనం చేశారు. మిగిలినవి బుధవారం నిమజ్జనం చేస్తారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీంశర్మ, ఆర్డీవో డీఎస్ వెంకన్న, సీఐ.వేణు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, విద్యుత్‌శాఖ డీఈ గడ్డం గణేశ్ పర్యవేక్షించారు దేవరుప్పుల మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నవరాత్సోవాలు ఘనంగా జరిగాయి. రెడ్డి సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన మండపంలో వినాయకుడి లడ్డును రూ.31 వేలకు మర్రి కల్యాణ్ రెడ్డి దక్కించుకున్నారు. జఫర్‌గఢ్ మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనం మంగళవారం కొనసాగింది. మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలం రూ.లక్షా 53 వేలకు అంచూరి యుగేందర్, కమల దంపతులు దక్కించుకున్నారు. గత ఏడాది లడ్డూ వేలం రూ.70 వేలు కాగా ఈసారి రెట్టింపునకు పైగా పలకడం విశేషం.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి

మెడిసిన్‌ను పరిశీలిస్తున్న రవీంద్రనాయక్

రఘునాథపల్లి, సెప్టెంబర్ 17: ప్రభుత్వ దవాఖానల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని పనిచేయాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాయ క్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రతను, మందుల స్టాక్, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. రవీంద్రనాయక్ మాట్లాడుతూ ప్రాథమి ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచి తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. 24గంటలు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, లేకుంటే శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్‌వో రవీందర్‌గౌడ్, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో శ్రీదేవి, డాక్టర్లు సుధీర్‌కుమార్, స్వర్ణలత, మల్లికార్జున్, మండల వైద్యాధికారి కమల్‌హాసన్, సిబ్బంది ప్రభాకర్, రమాదేవి, సాంబయ్య, శ్యాంసుందర్, సులోచన, సుజన, రజినీ పాల్గొన్నారు.

జాతీయ జెండాను అవమానపర్చిన బీజేపీ నేతలు

కిందకు జరిగిన జాతీయ జెండా

నర్మెట, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ జెండాను మండల అధ్యక్షుడు రంగు మురళి ఆవిష్కరించారు. అనంతరం నాయకులు ఎక్కడి వారు అక్కడికి వెళ్లిపోయిన కొద్ది సేపటిలోనే జెండా సుమారు మూడు అడుగుల కిందకి జారిపోయింది. ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటం సాక్షిగా నర్మెట ప్రధాన చౌరస్తాలో జాతీయ జెండాకు అవమానం జరిగిందని స్థానికులు చర్చించుకున్నారు. దీంతో కొద్దిసేపటి తర్వాత విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు మద్యాహ్న సమయంలోనే జాతీయ జెండాను అక్కడి నుంచి తొలగించారు. జాతీయవాదం చెప్పుకునే బీజేపీ ఏర్పాటు చేసిన జాతీయ జెండాకు అవమానం జరుగడం పలు విమర్శలకు తావిచ్చింది.

డీపీఆర్వో, ఏపీఆర్వోపై చర్యలు తీసుకోవాలి

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 17 : డీపీఆర్వో బండి పల్లవి(ఓడీ), అడిషనల్ పీఆర్వో కలవల శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు విలేకరులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్‌తోపాటు, అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేశ్ కుమార్‌తో కలిసి మాట్లాడారు. కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాపాలన దినోత్సవ వేడుకలను కవర్ చేయడానికి డీపీఆర్వో, ఏపీఆర్వోలు విలేకరులకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోగా అవమానించారని పేర్కొన్నారు. ఇటీవల గవర్నర్ పర్యటన రోజు కూడా ఇలాగే వ్యవహరించారని గుర్తు చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలు, కలెక్టర్ అధికారిక సమావేశాలకు సంబంధించిన సమాచారాన్ని తప్పుల తడకగా ఇస్తున్నారని వివరించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కలెక్టర్‌ను కోరారు. ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించిన ఏపీఆర్వో, ఫొటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ నియామకాలపై కూడా విచారణ జరిపించాలన్నారు. దీనిపై కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా స్పందిస్తూ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా డీపీఆర్వో, ఏపీఆర్వోలకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

జఫర్‌గఢ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా కే శ్రీకాంత్

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 17 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్/కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కే శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ప్రిన్సిపాల్ దేవులపల్లి శ్రీకాంత్‌తో పాటు ఉపాధ్యాయులు బదిలీపై వేర్వేరుచోట్లకు వెళ్లారు. ఈ నేపథ్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పని చేసిన కే శ్రీకాంత్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. టెన్త్, ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.

ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్క నాటాలి : ఆర్డీవో

మొక్కలు నాటి ప్రమాణం చేయిస్తున్న ఆర్డీవో వెంకన్న

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 17 : ప్రతి ఒక్కరూ అమ్మ పేరున మొక్క నాటి సంరక్షించాలని ఆర్డీవో డీఎస్ వెంకన్న కోరారు. మంగళవారం ఉపాధి హామీ సిబ్బంది స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఆయన మొక్కలు నాటి ప్రమాణం చేయించారు. నాటుదాం ఒక చెట్టు – అమ్మ పేరున అనే కార్యక్రమం ద్వారా పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, గ్రామస్తుల సహకారంతో 730 మొక్కలు నాటారని ఎంపీడీవో విజయశ్రీ తెలిపారు. ఆర్డీవో మాట్లాడుతూ అమ్మపేరు మీద మొక్కలు నాటడం చాలా మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ప్రేమయ్య, టెక్నికల్ అసిస్టెంట్ జాంబ, పంచాయతీ కార్యదర్శి చుక్క లింగయ్య, స్కూల్ కాంప్లెక్స